విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో

పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల   శుక్రవారం 13 డిసెంబర్ 2024   పేజీలు :4 వేల : 2.00




## నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే పూర్తి




ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలనను పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, గ్రూప్ –2 పరీక్షల నిర్వహణ, మెస్ ఛార్జీలపెంపు, కులగణన తదితర అంశాలపై బుధవారం సెక్రటేరియెట్?లో సీఎస్? శాంతి కుమారి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డితో కలిసి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ.. ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజా పాలనలో వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలనను ఈ నెల 31లోగా పూర్తిచేయాలని సూచించారు. వివరాలను యాప్‌లో నమోదు చేయాలని, ప్రతి 500 దరఖాస్తుల సర్వే బాధ్యతలను ఒక ఉద్యోగికి అప్పగించాలన్నారు. సర్వేలో ఇందిరమ్మ కమిటీ సభ్యులనూ భాగస్వామ్యం చేయాలన్నారు. ఏ గ్రామంలో సర్వే నిర్వహిస్తారో ఆ ముందు రోజు రాత్రి గ్రామంలో చాటింపు వేయించాలన్నారు.ఏడాది కాలంలోనే హాస్టల్? విద్యార్థులకు 40 శాతం మెస్?చార్జీలు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నామని మంత్రి చెప్పారు. ఈ నిర్ణయంతో 7 లక్షల 65 వేల మంది విద్యార్దులకు ప్రయోజనం కలుగుతున్నదన్నారు. కలెక్టర్లు తరచూ హాస్టళ్లను తనిఖీ చేసి సరుకుల క్వాలిటీని పరిశీలించాలన్నారు. ఈ నెల 14న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు సంక్షేమ హాస్టళ్లను సందర్శించి స్టూడెంట్స్‌తో కలిసి సహపంక్తి భోజనం చేస్తారని, ఇందులో విద్యార్థుల పేరెంట్స్ కూడా పాల్గొనాలని సూచించారు.రాష్ట్రంలో కోటీ 16 లక్షల కుటుంబాలకు గాను కోటీ12 లక్షల కుటుంబాల కులగణన సర్వే (99.09 శాతం) పూర్తయిందని మంత్రి చెప్పారు. ఇందుకు కృషి చేసిన అధికారులకు ప్రభుత్వం తరఫున మంత్రి అభినందనలు తెలిపారు. ఇంటింటి కులగణన సర్వేకు ఈ నెల13వ తేదీ చివరి గడువని, ఆ తర్వాత ప్రజాపాలన సేవా కేంద్రాల్లో కుటుంబ సర్వే వివరాలను నమోదు చేసుకోవచ్చని సూచించారు.ఈ నెల 15, 16 తేదీల్లో నిర్వహించే గ్రూప్– 2 పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

## కొమురవెల్లి మల్లన్న కల్యాణోత్సవాలపై మంత్రి కొండా సురేఖ సమీక్ష



డిసెంబర్ 29 నుండి 19 జనవరి 2025 వరకు జరగనున్న కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవాల సన్నాహాలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సచివాలయంలోని తన పేషిలో సమీక్ష నిర్వహించారు.మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ సమీక్షా సమావేశంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొన్నారు. కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణోత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపునా తీసుకోవాల్సిన చర్యలు, భక్తులకు అవసరమైన రవాణ, తాగునీరు, పారిశుధ్య వసతులు, దేవాలయంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సమావేశంలో చర్చించారు.రాష్ట్రంలోని వివిధ జిల్లాలతోపాటు మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి భక్తులు మల్లన్న కల్యాణం తిలకించడానికి వేలాదిగా తరలిరానున్నందునా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రులు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ బాలాజీ, సిద్దిపేట ఆర్డివో, కొమురవెల్లి ఆలయ ఏఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోస్ట్ వాంటెడ్ గంజాయి డాన్ అంగూర్ బాయ్ అరెస్టు




మోస్ట్ వాటెండ్ గంజాయి డాన్ అంగూర్ బాయ్ ఎట్టకేలకు పోలీసులకు చిక్కారు. ఆపరేషన్ ధూల్ పేట్?లో భాగంగా కర్వాన్‌లో అంగూర్ బాయ్?ను ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు.అంగూర్ బాయ్ అరెస్ట్?కు సంబంధించిన వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించారు. ధూల్‌పేట్‌లో గంజాయి డాన్‌గా ఎదిగిన అంగూర్ బాయ్ పది కేసుల్లో నిందితురాలిగా ఉన్నారని.. కొన్నాళ్లుగా ఆమె పోలీసులకు దొరక్కకుండా తప్పించుకు తిరుగున్నారని తెలిపారు.గంజాయి అమ్మకాల్లో రూ. కోట్లకు పడగలెత్తిన అంగూర్ బాయ్‌పై ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 3 కేసులు, మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో 4 కేసులు, ఆసిఫ్ నగర్, గౌరారం స్టేషన్లలో కొన్ని కేసులు ఉన్నాయన్నారు. గతంలో కొన్ని కేసుల్లో ఆమె జైలుకు కూడా వెళ్లొచ్చిందన్నారు. అంగూర్ బాయ్ కుటుంబ సభ్యులు పది నుంచి 15 మందిపై ఐదు నుంచి పది కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ క్రమంలోనే ధూల్‌పేట్‌లో గంజాయి హూల్‌సేల్, రిటేల్ అమ్మకాల్లో అరితేరిన అంగూర్ బాయ్‌ని అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా కార్వాణ్ ప్రాంతంలో ఎస్?టీఎఫ్, ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్ట్ చేశారని వెల్లడించారు. లేడీ డాన్?ను అరెస్టు చేసిన ఎస్?టీఎఫ్, ఎక్సైజ్ పోలీసులను ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్‌రెడ్డి అభినందించారు.


## సైనిక లాంఛనాల నడుమ వీర జవాన్

## సుబ్బయ్య అంత్యక్రియలు పూర్తి



ఆర్మీ జవాన్లు రోజువారీ డ్యూటీ లో భాగంగా.. కుంబింగ్ నిర్వహిస్తుండగా.. ల్యాండ్ మైన్ పై అడుగు వేసిన జవాన్ వెంటనే మిగిలిన 30 మంది జవాన్లను అప్రమత్తం చేశాడు.అనంతరం ఆ ల్యాండ్ మైన్ పేలడంతో జవాన్ సుబ్బయ్య వీర మరణం పొందారు. ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా రావిపాడు కు చెందిన వరికుంట్ల సుబ్బయ్య మృతదేహం నిన్న రాత్రి తన సొంత గ్రామానికి చేరుకుంది. కాగా ఈ రోజు జవాన్ సుబ్బయ్య సొంత తోటలో సైనిక లాంఛనాలతో అంత్యక్రియలు పూర్తి చేశారు. అంతకుముందు సైనిక లాంఛనాల నడుమ జరిగిన అంతిమయాత్ర కొనసాగగా.. పూలతో అలంకరించిన ప్రత్యేక వాహనంలో గ్రామస్తు, అభిమానుల నడుమ అమర వీరుడికి కన్నీటి వీడ్కోలు పలికారు. దీంతో ఆ ప్రాంతం మొత్తం భారత్ మాతాకీ జై నినాదాలతో హెూరెత్తి పోయింది.

## రాజీ పడితే ఇద్దరు గెలిచినట్లే..



మొండి పట్టుదల,ద్వేషాలు,కక్ష కారుణ్యాలతో ఏమీ సాధించలేమని,వివిధ కోర్టులలోని అనేక కేసుల్లో ఇరు వర్గాలు రాజీపడి పరిష్కరించుకుంటే ఇద్దరు గెలిచినట్లేనని జిల్లా ఎస్పీ జానకి అన్నారు.అలాగే బ్యాంకు రికవరీ,విద్యుత్ చౌర్యం,చెక్ బౌన్స్ లాంటి అనేక కేసులతో సహా కక్షిదారులు రాజీపడి పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. పోలీస్ అధికారులు కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్స్,సిబ్బంది కలిసి,రాజీ పడే కేసులను గుర్తించి ఇరు వర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ ద్వారా రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. ఈ నెల 14 న మహబూబ్ నగర్ జిల్లా కోర్టులో నిర్వహించే 'జాతీయ లోక్ అదాలత్' లో రాజీ పడి పరిష్కరించుకుంటే సత్వర న్యాయం జరుగుతుందని,అది రాజ మార్గం లాంటిదేనని ఎస్పీ పేర్కొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


## ప్రైవేట్ బడుల్లో తెలుగు లేనట్టే

## మాతృభాషకు డేంజర్ బెల్స్




పదేళ్ల కింద వరకు తెలుగు మీడియం విద్యార్థులతో కళకళలాడిన బడులన్నీ.. ప్రస్తుతం ఆ మీడియంలో అడ్మిషన్లు లేక వెలవెలబోతున్నాయి.సర్కారు, ప్రైవేటు, ఎయిడెడ్.. ఇట్ల స్కూలు ఏదైనా చదివేది ఇంగ్లీష్ మీడియమే అన్నట్లుగా పరిస్థితి తయారైంది. తెలుగు మీడియంలో చేరే పిల్లల సంఖ్య వేళ్లపై లెక్కపెట్టాల్సిన దుస్థితి.విద్యాహక్కు చట్టంతో పాటు నూతన నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్‌ఈపీ) సైతం విద్యలో మాతృభాషకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నది. ప్రైమరీ వరకూ మాతృభాషలోనే చదువులు కొనసాగించాలని న్యూ ఎన్?ఈపీ సూచించింది. కానీ, ప్రస్తుతం మన రాష్ట్రంలో ఈ పాలసీని అధికారికంగా అమలుచేయడంలేదు. దీంతో మాతృభాష నిబంధనను పక్కనపెట్టారు. మరోపక్క 2010 నాటికే చదువంటే ఇంగ్లీష్?లో చదవడం, రాయడం, మాట్లాడడం అనే స్థాయికి పరిస్థితులు మారాయి. ఇంగ్లీష్?లో పట్టు ఉన్న వాళ్లకు ఇతర రాష్ట్రాలు, ఇంగ్లీష్ మీడియం స్కూళ్లపై పేరెంట్స్ మోజు ఆత్మహత్య కంటే తక్కువేమీ కాదని ఎన్?సీఈఆర్టీ డైరెక్టర్ డీపీ సక్లానీ ఇటీవల పేర్కొన్నారు.ప్రైవేటు బడుల్లో దాదాపు ఇంగ్లీష్? మీడియంలోనే చదువుతున్నారు. ఈ విద్యాసంవత్సరం ఒకటో తరగతిలో మొత్తం 4.40 లక్షల మంది చేరితే దాంట్లో కేవలం 1,460(0.33%) మంది తెలుగు మీడియంను ఎంచుకున్నారు. ఇంగ్లీష్ మీడియంలో రెండో తరగతిలో 93.19%, మూడో తరగతిలో 93%, నాలుగో తరగతిలో 92.89% , ఐదో తరగతిలో 93.14 శాతం, ఆరులో 93%, ఏడులో 94%, 8వ తరగతిలో 94.05 శాతం, నైన్త్ క్లాసులో 94.71%, టెన్త్ క్లాసులో 95.71 శాతం మంది చదువుతున్నారు. ఎయిడెడ్ స్కూళ్లలోనూ ఇదే పరిస్థితి. అన్ని క్లాసుల్లోనూ 15శాతం వరకూ తెలుగుమీడియంలో చదువుతుం డగా.. ఇంగ్లీష్ మీడియంలో 70 శాతం నుంచి 75 శాతం వరకూ చదువుతున్నారు.

## నడికుడ మండల కేంద్రంలో నూతన అంబులెన్స్ ప్రారంభించిన ఎమ్మెల్యే




**డిసెంబర్ 12 హన్మకొండ జిల్లా నడికుడ మండలం (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**
ఈరోజు నడికుడ మండల కేంద్రంలో అత్యవసర వైద్య సేవలను ప్రజలకు అందుబాటులో ఉండాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి. నడికుడ మండల ప్రజలందరికీ అంబులెన్స్ ను అందుబాటులో ఉండాలని నూతన అంబులెన్స్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు,కార్యదర్శులు మరియు వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

## నిబంధనల ప్రకారం గ్రూప్ -2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి..



**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఏఎస్పీ చంద్రయ్య, పరీక్షల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి శిక్షణ,**
**వేములవాడ, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లాలోని అన్ని కేంద్రాల్లో గ్రూప్ -2 నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఏఎస్పీ చంద్రయ్య ఆదేశించారు. గ్రూప్ -2 పరీక్షల నిర్వహణపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అబ్జర్వర్స్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్, చీఫ్ సూపర్ ఇండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, లోకల్ రూట్ ఆఫీసర్లకు గురువారం శిక్షణ ఇచ్చారు. పరీక్ష కేంద్రంలో నిర్వర్తించాల్సిన విధులపై వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం, టీజీ పీఎస్సీ ఆదేశాల మేరకు జిల్లాలో 15-12-2024 ఆదివారం ,ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు, 16-12-2024 సోమవారం,ఉదయం 10.00 నుంచి 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 03.00 నుంచి 05.30 వరకు పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. పరీక్షకు మొత్తం 7163 మంది పరీక్షకు హాజరుకానున్నారని వెల్లడించారు. ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తరువాతే పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని స్పష్టం చేశారు. జిల్లాలో 26 కేంద్రాలు. ఉదయం 09.30 గంటల తరువాత, మధ్యాహ్నం 02.30 గంటల తరువాత అభ్యర్థులకు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం అబ్జర్వర్స్ 26, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ 26 చీఫ్ సూపర్ ఇండెంట్స్ 26 ఉన్నట్లు పేర్కొన్నారు. ప్రతి పరీక్ష కేంద్రంలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు పరిశుభ్రత పనులు చేయించాలని, సెస్ అధికారులు కరెంట్ సరఫరాలో లోపాలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఒక రోజు ముందే చూసుకోవాలి,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఒక రోజు ముందే తమ పరీక్ష కేంద్ర చిరునామా సరిచూసుకోవాలని పేర్కొన్నారు. బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు పరీక్ష రోజు నిర్దేశించిన సమయాన్ని కంటే ముందే చేరుకోవాలని సూచించారు. అభ్యర్థులు తమ గుర్తింపు కార్డులు మినహా ఏమీ వెంట తీసుకురావద్దని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎగ్జామ్ సెంటర్ చీఫ్ సూపరింటెంట్లు , ఆర్సీఓ, జేఎన్టీయూ అగ్రహారం కళాశాల ప్రిన్సిపాల్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయంలో 3వరోజు గీతజయంతి ఉత్సవాలు



**వేములవాడ, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో మూడవ (చివరి) రోజు గీతా జయంతి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉదయం అ శ్రీ స్వామివారికి మాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, పరివార దేవతార్చనలను అర్చకుల వేదమంత్రాలతో పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగిరెడ్డి మండపంలో సంస్కృత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు సంపూర్ణ భగవద్గీత పారాయణం, గీతోపదేశం చేశారు.

## రాజన్న ను దర్శించుకున్న తెలుగు సినీ నటి గార్లపాటి కల్పలత



**వేములవాడ, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
తెలుగు సినీ నటి గార్లపాటి కల్పలత (పుష్ప2 తెలుగు చిత్రం పుష్ప తల్లి గా నటించినారు.)స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు అనంతర ఆలయ అర్చకులు లడ్డు ప్రసాదం అందజేసి ఆశీర్వదించారు.

### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బల్లమల్లేష్ దశదినములు కార్యక్రమానికి హాజరైన

## కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 12 (మన వార్తా ప్రతినిధి)**
సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి బలమల్లేష్ దశ దిన కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ,వారితోపాటు సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు అజీజ్ పాషా , సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్ల వెంకట్ రెడ్డి ,నల్లగొండ జిల్లా కార్యదర్శి సత్యం,ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారులి

## డిసెంబర్ 14న కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్



**పిల్లల తల్లిదండ్రులను కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆహ్వానించాలి, పౌష్టికరమైన రుచికరమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి, కామన్ డైట్ మెనూ అమలు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు.**
**వేములవాడ, డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రెసిడెన్షియల్ పాఠశాలలు, కే.జీ.బీ.వి , మాడల్ స్కూల్స్, ఆశ్రమ పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ అమలు కార్యక్రమ ప్రారంభోత్సవము పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, డిసెంబర్ 14న ప్రభుత్వ ఆదేశాల మేరకు కామన్ మెనూ కార్యక్రమం ప్రారంభోత్సవము ఉంటుందని అన్నారు. అనంతరం కామన్ డైట్ ప్లాన్ సంబంధించిన హాండ్ బుక్ ముఖ్య అతిథి చే ఆవిష్కరించి ప్రసంగిస్తారని, అనంతరం 1 గంటలకు ముఖ్య అతిథి, పిల్లలు పిల్లలు తల్లి దండ్రులతో పాటు భోజనం చేస్తారని కలెక్టర్ తెలిపారు. శనివారం నాడు కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉన్నందున ఆరోజు నాన్ వెజ్ ఆదివారం మెనూ తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. గతంలో ఉన్న డైట్ చార్జీలు 8 సంవత్సరాల తర్వాత 40 శాతం ప్రస్తుత ప్రభుత్వం పెంచిందని, కాస్మెటిక్ చార్జీలను 16 సంవత్సరాల తర్వాత 200 శాతం పెంచినట్లు, పాఠశాలలో చదివి విద్యార్థుల ఎదుగుదల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం అత్యంత శ్రద్ధ వహిస్తుందనే సందేశం ముఖ్య అతిథి మాట్లాడేలా చూడాలని అన్నారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం గురించి తల్లిదండ్రులకు కామన్ డైట్ లాంచ్ సందర్భంగా తెలియజేయాలని అన్నారు. రాష్ట్రం మొత్తం మీద ఒకే డైట్ ప్లాన్ అమలు అవుతుందని, పిల్లలకు పౌష్టిక, రుచికరమైన ఆహారం అందించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పాఠశాలలకు సరుకులు ఏ విధంగా వస్తున్నాయి కిచెన్ లో ఏ విధంగా భద్రపరచాలి, విద్యార్థులకు రుచికరమైన ఆహారం ఆదిత్య ఎందుకు తీసుకోవాల్సిన చర్యలు అంశాల పై సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కిచెన్, డైనింగ్ ఏరియా లను శుభ్రం చేయాలని, ఆ ప్రాంతాలను ఎప్పుడు శుభ్రంగా ఉంచుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఈవో జగన్మోహన్ రెడ్డి, రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్.సి. ఓ.లు, ప్రిన్సిపాల్, విద్యాశాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత సైకిళ్లను పంపిణీ చేయడం అభినందనీయం



**౹మాజీ మంత్రి చంద్రశేఖర్**
**జహీరాబాద్, డిసెంబర్ 12 (మన వార్తా):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు కె ప్రసాద్ రెడ్డి స్వచ్ఛంద సంస్థ ద్వారా ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం పీచర్యాగడి తండా, మాచిరెడ్డి పల్లి, సజ్జాపూర్ లలో కె ప్రసాద్ రెడ్డి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో మాజీ మంత్రి జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఎ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పేద విద్యార్థులకు కె ప్రసాద్ రెడ్డి ఉచితంగా సైకిళ్లను అందించడం అభినందనీయమని అన్నారు. సమయానికి బడికి వెళ్ళి శ్రద్ధగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తన్వీర్, ముల్తానీ, షాకిర్ అలీ, ఉగ్గెల్లి రాములు, జహీరాబాద్ పురపాలక సంఘం మాజీ కొఆప్షన్ సభ్యులు మొయిజ్, శౌకతలీ, వినోద్, అడవి రెడ్డి, ఇనాయిత్, నయిమ్, తదితరులు పాల్గొన్నారు.

## మళ్ళీ తెరపైకి ఐడిఎస్ఎంటి సర్వే



**: లబ్ధిదారుల గుండెల్లో మొదలైన గుబులు**
**జహీరాబాద్, డిసెంబర్ 12 (మన వార్తా):** జహీరాబాద్ పట్టణంలోని ఐడిఎస్ఎంటి 158 సర్వే నంబర్ లో సర్వే మళ్ళీ మొదలు పెట్టడంతో, ఆ సర్వే నంబర్ లో ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న లబ్ధిదారుల్లో గుబులు మొదలయింది. 30 సంవత్సరాల క్రితం జహీరాబాద్ పురపాలకసంఘం లేఅవుట్ వేసి విక్రయించిన ప్లాట్లను కొని, ఇండ్లను నిర్మించుకుని నివాసం ఉంటున్న వారిలో రోజు కూలీలుగా జీవితాలు గడుపుతున్న పేద ప్రజలే ఎక్కువగా ఉన్నారు. గురువారంనాడు కొందరు ప్రైవేటు వ్యక్తులు 158 సర్వేలో తమకు సంబంధించిన 10 ఎకరముల భూమి ఉన్నదని, న్యాయస్థానం అనుమతితో తమకు సంబంధించిన భూమి సర్వేను చేయించారు. గమనించిన అక్కడి నివాస ప్రజలు వచ్చి గుమిగూడారు. తమ ఇండ్లు, ప్లాట్ల విషయంలో ఏం జరుగుతుందోనని చూస్తూ ఉండిపోయారు. సర్వే అధికారులను సమాచారం అడగగా తమ శాఖ ఉన్నతాధికారుల సూచన మేరకు, సర్వే అనుమతుల ధృవ పత్రాలను అనుసరించి ప్రైవేటు వ్యక్తికి సంబంధించిన భూమి హద్దులను సూచించడానికి డిజిటల్ సర్వే ద్వారా కొన్ని హద్దులను గుర్తించినట్లు, మిగతా పూర్తి సర్వే జిల్లా అధికారుల సూచన మేరకు సర్వే చేస్తామని అన్నారు. ఇదిలా ఉండగా గతంలో రెండుసార్లు భూమి సర్వే చేస్తున్న సందర్భంలో అక్కడ నివాసముంటున్న ప్రజలు సర్వేను అడ్డుకోవడంతో సర్వే పూర్తికాలేదు.

## రుక్మద్దీన్ మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు



**డిసెంబర్ 12. మన వార్త ప్రతినిధి**
**-మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్...**
జీడిపల్లి గ్రామానికి చెందిన రుక్మద్దీన్ మరణం బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటునిమాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. కల్వకుర్తి మండల పరిధిలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రుక్మద్దీన్ గత వారం రోజుల కింద గుండెపోటుతో మరణించారు ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జీడిపల్లి గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి 10000/- రూపాయలు ఆర్థికసహాయంఅందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రుక్మద్దీన్ గ్రామ సర్పంచిగా ఎన్నో సేవలు అందించాడు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేశాడు అంతేకాక రుక్మద్దీన్ సేవలను గుర్తించి మండల కోఆప్షన్ సభ్యునిగా అవకాశం ఇచ్చామని తెలిపారు. ఆయన మరణించడం బాధాకరమని తెలిపారు. వారి వెంట టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు భావనల మధు, కో ఆప్షన్ నెంబర్ మనోహర్ రెడ్డి, మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ కాజా,మాజీ ఎంపిటిసి మల్లేష్ యాదవ్,టిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వట్టెపుకిషోర్, తాండ్ర తిరుపతి, వట్టేపుగణేష్ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్రంలో అందరికీ మంచి రోజులు వచ్చాయిఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస



**-ట్రైకార్ కార్యాలయం లో కవులు కళాకారులకు ఘనంగా సన్మానం...**
**మహబూబ్ నగర్. డిసెంబర్ 12. మన వార్త ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో అందరికీ మంచి రోజులు వచ్చాయి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్మానించిన కవులు కళాకారులకు గురువారం నాడు ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ట్రైకార్ కార్యాలయం లో ఉద్యమకారుల సమక్షం లో మరోసారి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సన్మాన గ్రహీతలను ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాధన కోసం శ్రమించిన పలువురు కవులను కళాకారులను ఈరోజు మళ్లీ ఒకసారి ట్రైకార్ కార్యాలయం లో సన్మానించుకోవడం సంతోషంగా ఉందని కవులను కళాకారులను సన్మానించుకోవడం మన తెలంగాణ తల్లిని సన్మానించుకున్నట్లే ఉందని అన్నారు .కవులను కళాకారులను సన్మానించి గౌరవించుకోవడం మన సంప్రదాయమని, ఆ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈరోజు ట్రైకార్ కార్యాలయం లో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం ఆనందంగా ఉందని, తెలంగాణ ఉద్యమానికి ఊపిరి నింపి, తెలంగాణ కీర్తిని నలుదిశలా వ్యాప్తి చేసిన కవులను కళాకారులను తెలంగాణ ఉద్యమకారుల సమక్షం లో మరోసారి సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు ప్రత్యేకంగా ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ను అభినందిస్తున్నాను అని ఆయన అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం వ్యక్తి పూజకు మాత్రమే ప్రాముఖ్యత ఇచ్చిందని ఎప్పుడు కూడా ఇలాంటి మంచి ఆలోచనలు చేయలేదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య నాయక్, అద్దంకి దయాకర్, అందెశ్రీ, అశోక్ తేజ, పాశం యాదగిరి, సూర్యం, జయరాజు తదితరులు ఉన్నారు.

## యువ నాయకులు ఎల్. కార్తికేయ జన్మదిన సందర్భంగా వాల్మీకి ఆవాసంలో అన్నదానం

**జగిత్యాల ,డిసెంబర్ 12 ( మన వార్తలు ప్రతినిధి సాకేత)**
శాసనమండలి సభ్యులు ఎల్ రమణ కుమారుడు కార్తికేయ జన్మదినం సందర్భంగా వాల్మీకి ఆవాసంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సేవా భారతి ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఆశ్రయము కల్పించి క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్న వాల్మీకి ఆవాసంలో తన వంతు చేయూతను అందించాలనే ఉద్దేశంతో తన జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు తన వంతు సహకారం ఉంటుందని కార్తికేయ తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఎల్.కార్తికేయ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మానసికొల్లాసానికి అటలు దోహదపడతాయి..




**-మండల అభివృద్ధి అధికారి భీమేష్...**

**జమ్మికుంట,డిసెంబర్ 12( మన వార్త ప్రతినిధి):**
క్రీడల ద్వారానే శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని,మానసిక ఉల్లాసానికి ఆటలు దోహదపడతాయని జమ్మికుంట మండల అభివృద్ధి అధికారి భీమేశ్ విద్యార్థులకు సూచించారు.స్థానిక జిల్లాపరిషత్ బాలుర పాఠశాలలో జరుగుతున్న సీఎం కప్ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేస్తూ వారు మాట్లాడారు.పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయులు విద్యార్థులను క్రీడారంగంలో అత్యద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని, ఈ ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులను చూస్తే అర్థమవుతుందని అన్నారు.ఖో, ఖో పోటీలలో మండల ప్రథమ స్థానం పొందిన కొత్తపల్లి పాఠశాల విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి హేమలత, బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు నల్లగొండ సదానందం సిఎం కప్ ఆటల పోటీల ఇంచార్జ్ శ్రీలత, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రేమలత, రేణుక, ఆఫ్షా, శ్రీనివాస్, భగత్, వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి



**-గజ్జెల శ్రీకాంత్ జిల్లా కార్యదర్శి..**

**జమ్మికుంట, డిసెంబర్ 12( మన వార్త ప్రతినిధి):** ఎస్ఎఫ్ఐ జమ్మికుంట మండల కమిటీ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులతో 18 మందిని కళాశాల కమిటీ ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పుడు విద్యార్థులకు మధ్యాహ్న భోజనము అమలు చేస్తా అని చెప్పి ఇంతవరకు కూడా దానిపైన ఎలాంటి ఊసే లేకుండా పోయింది. కావున ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. జూనియర్ కళాశాల విద్యార్థులకు రావలసిన ఉపకార వేతనాలు బకాయిలో ఉన్న పరిస్థితి రాష్ట్ర వ్యాప్తంగా ఉంది. కావున బకాయిలో ఉన్న ఉపకార వేతనాలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ప్రభుత్వ కళాశాల లో చదువుతున్న విద్యార్థులకు ఫ్రీ బస్ పాస్ లు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా కళాశాల అధ్యక్ష కార్యదర్శులు గా అంజి, రాకేష్, ఉపాధ్యక్షులు అజయ్, రాచరణ్, సహాయ కార్యదర్శి శౌర్య తేజ, వివేక్ సభ్యులు చరణ్ పవన్, వినయ్, కలీం, శ్రీహిత్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మండలంలో బిజెపి బూత్ కమిటీల ఎన్నిక..



**జమ్మికుంట, డిసెంబర్ 12( మన వార్త ప్రతినిధి)**
జమ్మికుంట మండలంలోని బిజెపి పోలింగ్ బూత్ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ గురువారం వావిలాల గ్రామంలోని పోలింగ్ బూత్ నంబర్ 143, 144 లలో పోలింగ్ అధ్యక్షులు మరియు బూత్ కమిటీలను ఎన్నుకున్నారు. పోలింగ్ బూత్ అధ్యక్షులుగా మేడిపల్లి సమ్మయ్య, రాగళ్ల మహేష్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, సభ్యత ఇంచార్జ్ ఆకుల రాజేందర్, మరియు విరగొని రాజన్న, తూడి గణేష్, తోడేటి శ్రీనివాస్ , మేడిపల్లి పద్మ ,రుద్రవరం సదాశివ చారి, కొండా హరీష్, మల్లన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ వితరణ



**ఇల్లంతకుంట డిసెంబర్: 12 ( మన వార్తా ప్రతినిధి బొంగోని రాజు )**
రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం దాచారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు రాజన్న సిరిసిల్ల జిల్లా గౌడ ఆఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయుడు రాణి,రాజన్న సిరిసిల్ల జిల్లా గోపా అధ్యక్షుడు అమరేందర్ గౌడ్,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,బాల గౌడ్,మహేష్ గౌడ్,ముత్తయ్య గౌడ్,నాగరాజు గౌడ్,పాఠశాల ఉపాధ్యాయులు నరేందర్ రెడ్డి,శ్రీనివాస్,దావీద్,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వివాహిత మృతి

**ఇల్లంతకుంట డిసెంబర్: 12 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పోత్తూరు గ్రామ సమీపంలో రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ఘటనలో వివాహిత మృతి చెందింది. మండలంలోని నారెడ్డి పల్లెకు చెందిన ఆకారం అజయ్,పూజిత దంపతులు కరీంనగర్ లోని వాణినికేతన్ కాలేజీ కి వెళ్లి డిగ్రీ సెమిస్టర్ పరీక్ష కొరకు హల్ టికెట్ తీసుకొని తిరిగి వస్తుండగా మండలంలోని పొత్తూర్ పెట్రోల్ బంక్ సమీపంలో ఎదురుగా వస్తున్న ద్వి చక్ర వాహనం వీరి వాహనాన్ని ఢీ కొట్టింది. ప్రమాదం లో పూజిత కింద పడి పోగ తల వెనుక భాగమున,చెవి నుండి,ముక్కు నుండి తీవ్రంగా రక్తం కారింది. భర్త అజయ్ కి కూడా తీవ్రంగా గాయాలు కావడంతో వెంటనే కరీంనగర్ లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించిగా చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. వీరి వాహనాన్ని ఢీకోట్టి మృతికి కారణమైన ఇల్లంతకుంట పట్టణానికి చెందిన చెల్లురి అభిలాష్ పై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని మృతురాలు మామ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

## బాలు భద్ర రావు సంస్కరణ కార్యక్రమంలో పాల్గొని భద్రరావు చిత్రపటానికి నివాళులుఅర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 12 (మన వార్త ప్రతినిధి)**
కొత్తగూడెం సొసైటీ అధ్యక్షుడు మండే వీర హనుమంతరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన నాయకులగూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలు భద్ర రావు సంస్కరణ కార్యక్రమం లో పాల్గొని భద్రరావు గారి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఆళ్ళ మురలి టీపీసీసీ సభ్యులు నాగ సీతారాములు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతలపూడి రాజశేఖర్ కొత్తగూడెం కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి మరియు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నటువంటి పెద్దలు భాగం మోహన్ రావు బత్తుల కేశవరావు కొప్పుల శ్రీనివాసరెడ్డి బైరు సాంబయ్య అజ్మీర అమృ కిన్నెర వెంకన్న కుమారి రవీందర్ వడుగు నరసింహారావు మండే శ్రీను గూగు లోతు కోటేష్ వడుగు వెంకటేష్ మల్లిపెద్ది నాగరాజు బాలు అచ్చయ్య దండు కృష్ణయ్య కో మారి యాలకొండయ్య చింతాల నారాయణ మరియు బంధువులు స్నేహితులు పార్టీ నాయకులు పాల్గొని చిత్రపటానికి నివాళులర్పించడం జరిగింది.

## పురపాలక లో వివిద కాలనీలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన పుర చైర్మన్ ఎడ్మ సత్యం



**డిసెంబర్ 12మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోనిపురపాలక పరిధిలోని వార్డు నెం. 3, 6, 17 వార్డ్ లలో వివిద కాలనీలలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పుర చైర్మన్ ఎడ్మ సత్యం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత లోపించకూడదని కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మహమ్మద్ షాహెద్, 3 వ వార్డు కౌన్సిలర్ సూర్య ప్రకాష్ రావు, 17 వ వార్డు కౌన్సిలర్ ఏజాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మసూజ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, సి. హెచ్. సతీష్, లింగారెడ్డి, చంద్ర శేఖర్, సంతోష్ రెడ్డి, భీమయ్య, శివ, అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదాన వితరణకు రెండు వసంతాలు పూర్తి



**జమ్మికుంట, డిసెంబర్ 12( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయం బొమ్మల గుడిలో అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన వితరణ గురువారంతో రెండు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా శివాలయంలో నిర్వహించిన రెండవ వార్షికోత్సవ వేడుకలకు ఆలయ ట్రస్ట్ అయిన కొండూరు దుర్గ ప్రసాద్ హాజరై అన్నపూర్ణ సేవా సమితి సభ్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఆకలితో అలమటించే నిరుపేదల కడుపునిండా బోజనం వితరణ చేస్తున్న సేవాసమితి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, దాతలు, బొమ్మలగుడి అభివృద్ధి దాతలు పాల్గొన్నారు. నలుగురి పేద ప్రజలకు అన్నదానం చేయాలనే మా సంకల్పానికి ప్రాణం పోసి ఇంతగా సహకరించిన దాతల%శీ%దరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మా సంకల్పానికి ఇదేవిధంగా మీ సహాయ సహకారాలు ఉండాలని ఆ విశ్వేశ్వర స్వామి అనుగ్రహం ఎల్లవేళలా దాతల కుటుంబంపై ఉండాలని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు విశ్వేశవ స్వామిని ప్రార్థించారు. భవిష్యత్తులో కూడా నిత్య అన్నదానానికి దాతలు సహకరించాలని కోరారు. తదనంతర దాతలకు మహా అన్నదానం నిర్వహించారు.

## కల్వకుర్తి లో టిడిపి సభ్యత్వాలు చేయించిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థిబాదెపల్లి రాజు గౌడ్



**డిసెంబర్ 12 మనవార్త ప్రతినిధి**
కల్వకుర్తి మండల కేంద్రంలో ఈరోజు తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలుతెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నందమూరి తారక రామారావు అభిమానులు ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా 100 రూపాయల రుసుం చెల్లించి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. కల్వకుర్తి నియోజకవర్గం లో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరు పసుపు జెండాను చూస్తేనే పేద ప్రజలకు అండ అని వారు గుర్తు చేయడం జరిగింది. నాడు నందమూరి తారక రామారావు అధికారంలో ఉన్నప్పుడు రెండు రూపాయల కిలో బియ్యం కావచ్చు బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం కావచ్చు మండల కేంద్రాలు నిర్మాణంలో వారి పాత్ర కీలకం మాండలికల సృష్టికర్త వారు పెన్షన్ గురుకులాలు ఇలా ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు వారు ఆధ్వర్యంలో జరిగాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఎన్నో అద్భుతమైన కార్యక్రమాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లోని నారా చంద్రబాబునాయుడు ఎన్నో అద్భుతమైన ఫలితాలు అభివృద్ధిని చేసి చూపించాడు. ఐటి రంగం ఇలా చెప్పుకుంటూ పోతే వందలాదిగా వారి కార్యక్రమాలు ఉంటాయి భవిష్యత్తు నాయకుడు ముందుచూపుఉన్న నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా ప్రజలు గుర్తు చేసుకున్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ కల్వకుర్తి నియోజకవర్గం లో అధికారం వచ్చే అవకాశం ఉందని ప్రజలు స్వచ్ఛందంగా తెలియజేస్తున్నారు.

## నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు ఇండియా ఆధ్వర్యంలో వేములవాడ ఆర్డీవో కు వినతిపత్రం



**-జర్నలిస్టులపైన సినీ నటుడు మోహన్ బాబు వారి అనుచరులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాము ..**

**వేములవాడ డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ కు వినతిపత్రం సమర్పించిన వేములవాడ ఎన్యుజె ఐ ప్రెస్ క్లబ్ సభ్యులు సినీ నటుడు మోహన్ బాబు యొక్క కుటుంబ కలహాలకు సంబంధించిన వార్తను కవరేజ్ చేయుటకు వెళ్లిన పాత్రికేయులపైన మోహన్ బాబు దాడికి పాల్పడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము. పాత్రికేయులపైన దాడి చేయడం సరైంది కాదని దాడికి పాల్పడిన సినీ నటుడు మోహన్ బాబుపైన చట్ట పరంగా తగిన చర్యలు తీసుకోవాలని విధి నిర్వహణలో ఉన్న మీడియా ప్రతినిధులపై ఇలాంటి దాడులు మళ్లీ పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్టు ఇండియా (ఎన్యుజెఐ) ఆధ్వర్యంలో డిమాండ్..చేస్తున్నాం వేములవాడ నియోజకవర్గ అధ్యక్షుడు కోడం కనకయ్య, ఉపాధ్యక్షులు ఏనుగుల శ్రీనివాస్, గున్నాల నరేష్,ప్రధాన కార్యదర్శి రాజేందర్, కోశాధికారి మహేష్, సంయుక్త కార్యదర్శి చిలుక దేవదాస్, సహాయ కార్యదర్శి కోడం సురేష్,ప్రచార కార్యదర్శి చిలుక బాబు,తాటి పెల్లి నరసింహస్వామి,రామ్ కిషన్,సంతోష్, ప్రవీణ్,గణేష్,వేణు, రమేష్,సుల్తాన్, హరీష్,మరియు జర్నలిస్టు మిత్రులు పాల్గొన్నారు.

## స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో దత్త పౌర్ణమి పోస్టర్ ఆవిష్కరణ....



**బోయిన్పల్లి డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి శ్రీధర్ )**
రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం స్తంభంపల్లి సాయిబాబా ఆలయంలో గురువారం రోజున దత్త పౌర్ణమి పోస్టర్ శ్రీశ్రీశ్రీ దేవదాస్ స్వామి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. శ్రీ శ్రీ శ్రీ దేవదాస్ స్వామి మాట్లాడుతూ ఆదివారం జరిగే దత్త పౌర్ణమి 11 వ వార్షికోత్సవం సందర్భంగా దత్త పౌర్ణమి వేడుకలు నిర్వహించబడును మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని శ్రీశ్రీశ్రీ దేవదాస్ స్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పులి లక్ష్మీపతి గౌడ్,కమలాకర్ రెడ్డి, రామకృష్ణ గౌడ్, గణేష్ గౌడ్, రాములు శ్రీనివాస్ గౌడ్,శంకర్,యాదగిరి, కరుణాకర్, మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## భూముల సర్వే పై కలెక్టర్ సమీక్ష



**హనుమకొండ జిల్లా డిసెంబర్ 12(మనవార్తప్రతినిధి కొడెపాకశ్రీకాంత్):** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలోని ఇనుపరాతి గుట్ట పరిధిలో ఫారెస్ట్, పట్టా భూముల సర్వే పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య గురువారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయా గ్రామాల పరిధిలో ఉన్న ఫారెస్ట్, పట్టాదారు భూముల సర్వే ఎంతవరకు వచ్చిందనే వివరాలను సర్వే, ఫారెస్ట్, రెవెన్యూ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సర్వేను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఎఫ్ఓ లావణ్య, హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కుడా పివో అజిత్ రెడ్డి, ఫారెస్ట్, సర్వే, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మురికి కాలువ నిర్మాణ పనులను ప్రారంభించిన చంద్రశేఖర్



**జహీరాబాద్, డిసెంబర్ 12 (మన వార్తా):** కోహీర్ మండలం కోత్తుర్ (కే) గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త కె ప్రసాద్ రెడ్డి సహకారంతో నిర్మిస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులను మాజీ మంత్రి జహీరాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ ఎ చంద్రశేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ శేఖర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల అభివృద్ధి కొరకు పాటుపడుతూ, ప్రజలకు సేవలు అందిస్తున్న ప్రసాద్ రెడ్డిని చంద్రశేఖర్ అభినందించి సన్మానించారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి సంవత్సర కాలం పుర్తి అయిన ప్రజా పాలన సందర్భంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అందరికీ చేరుతున్నాయని, రాబోవు రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు రానున్నాయని అన్నారు. అధికారాన్ని కట్టబెట్టిన ప్రజల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ టీఎస్ ఐడీసీ చైర్మన్ తన్వీర్, డిసిసి వాయిస్ ప్రెసిడెంట్ ముల్తాని, ఉగ్గేల్లి రాములు, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ హర్షద్, మాజీ వైస్ ఎంపీపీ షాకీర్ అలీ, మాజీ ఎంపీపీ షౌకత్, కోహిర్ పట్టణ అధ్యక్షులు షంషేర్ అలీ, మొయిజుద్దీన్, జ్ఞాన రత్నం, వీరారెడ్డి, కాంగ్రెస్ నాయకులు వినోద్, అడవిరెడ్డి, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయండి



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 12)** శాయంపేట మండల కేంద్రంలో నేడు ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టబోతున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు మల్యాల అమరేందర్ మహారాజ్ పిలుపునిచ్చారు. అణగారిన బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు మౌలిక వసతులు విద్య, వైద్యం, ఉపాధి, ఇల్లు, భూమి ఐదు గ్యారంటీలను ప్రభుత్వమే అమలు చేయాలని, నిరుపేద ప్రజలకు ప్రభుత్వమే రాజ్యాంగబద్ధమైన హక్కులను కల్పించాలనే ప్రధానమైన డిమాండ్లతో రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు తెలిపారు. ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే రిలే నిరాహార దీక్షలను ప్రజలు ప్రజాతంత్ర వాదులు, మేధావులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

## పాఠశాలలో సొంత ఖర్చుతో సీసీ కెమెరాలు ఏర్పాటు



**ఇల్లంతకుంట డిసెంబర్: 12 ( మనవార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం వల్లంపట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ కేతిరెడ్డి అనసూయ-వెంకట్ నర్సింహా రెడ్డి. 20,000 వేల రూపాయలు తన స్వంత ఖర్చుతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూస గోవర్ధన్, ఉపాధ్యాయులు కటకం శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు సర్పంచును అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు



**- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా డిసెంబర్ 12(మనవార్తప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి సందేహాలు నివృత్తి చేసేందుకు ఫిర్యాదుల స్వీకరణకు సంబంధించిన వివరాల కోసం హనుమకొండ జిల్లా కలెక్టరేట్లో టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రావిణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించి టోల్ ఫ్రీ నెంబర్ 1800425115 ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ టోల్ ఫ్రీ నెంబర్ అన్ని పని దినాలలో ఉదయం 10:30 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందన్నారు. ఈ నెల 16వ తేదీ నుండి ఈ టోల్ ఫ్రీ నెంబర్ పంకచేస్తుందన్నారు. ఇందుకుగాను 2బి హెచ్ కె జిల్లా నోడల్ అధికారులుగా శ్రీనివాసులు, 2బి హెచ్ కె మేనేజర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ ఇంజనీర్ రమాదేవి సందేహాలను నివృత్తి చేస్తారని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రజలకు సూచించారు.

## పెంబర్తి లో ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే ను సందర్శించిన

**-ఎంపిడిఓ జె ప్రవీణ్ కుమార్..**



**హసన్ పర్తి డిసెంబర్ 12(మనవార్తప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి సర్వే, చేస్తున్న సర్వే ను ఈ రోజు పెంబర్తి గ్రామంలో అకస్మాత్తుగా హసన్ పర్తి ఎంపిడిఓ జె ప్రవీణ్ కుమార్, ఎంపీఓ కట్ల కరుణాకర్ రెడ్డి, హౌజింగ్ డిఇ సిద్దార్థ నాయక్, సందర్శించారు, ఇందిరమ్మ ఇండ్ల కమిటి చైర్మన్, నాగవల్లి శ్రీనివాస్ ప్రత్యేక అధికారి కమిటి సభ్యులు జోరుక పూల, తాళ్లపెల్లి రమాదేవి- రమేష్, గోపాల్, కొయ్యడ సునీల్, సౌరం సుధాకర్, కన్వీనర్ పరకాల హేమలత పంచాయతీ కార్యదర్శి, కారోబార్ చాతల్ల సదానందం ఇందిరమ్మ ఇండ్ల ఇంటి ఇంటి కి వెళ్ళి వారి వివరాలు తెలుసుకొని, సర్వే చేస్తున్నారు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించండి ఎస్సై రమాదేవి...



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 12 (మనవార్త ప్రతినిధి)**

సుజాతనగర్ మండలం నాయకులగూడెం శివారు ప్రధాన రహదారిపై సుజాతనగర్ పోలీసులు ట్రాఫిక్ నియమాలు ఉల్లంగించే వాహనాలపై స్పెషల్ డ్రైవ్ ని నిర్వహించడం జరిగింది. వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని, సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదని, ఆల్కహాల్ తాగి వాహనం నడపరాదని, అదేవిధంగా పెండింగ్ లో ఉన్న వాహనాల చల్లాన్లను ఎప్పటికప్పుడు క్లియర్ చేసుకోవాలని సూచించడం జరిగింది. ఈ స్పెషల్ డ్రైవ్ లో నేను మరియు మా సిబ్బంది ఏ ఎస్ ఐ వెంకటేశ్వర్లు, హెచ్ సి చంద్రశేఖర్, పీసీ రమేష్, హెచ్ జీ లాజర్, ప్రభాకర్ లు పాల్గొన్నారు.

## టీపీసీసీ, లీగల్ సెల్, ఆర్టీఐ డిపార్ట్మెంట్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా వంగళ కర్ణ నియమకం



**వేములవాడ డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

వేములవాడ పట్టణానికి చెందిన న్యాయవాది వంగల కర్ణను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ (టీ .పి .సి .సి . లీగల్ సెల్ ), హ్యూమన్ రైట్స్, ఆర్.టి.ఐ డిపార్ట్మెంట్స్ రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమిస్తూ ఈ రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ కొన్నూరు రంజిత్ గౌడ్, న్యాయవాదులు పాల్గొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర చైర్మన్ శ్రీ పొన్నం అశోక్ గౌడ్ కి, ప్రభుత్వ విప్ %ఽ% వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలుపుతూ లీగల్ సెల్ సేవలు ప్రతి కార్యకర్తకి అందేలా, గత ప్రభుత్వ హయంలో కాంగ్రెస్ కార్యకర్తల పైన నమోదు అయ్యిన తప్పుడు కేసులు విచారణలో, కార్యకర్తలకి ఎటువంటి న్యాయ సహాయం చేయడంలో అయ్యిన లీగల్ సెల్ ప్రముఖ పాత్ర వహిస్తుంది, కావున ప్రతి కార్యకర్త లీగల్ సెల్ సేవలు వినియోగించుకోగలరు అని తెలిపారు.

## మారుమూల గిరిజన ప్రాంత హాస్టల్లో పూర్తిస్థాయి వసతులు కల్పించాలి



**-విద్యార్థుల స్నానాలకు వేడి నీటి సౌకర్యం కల్పించాలి.....**

**వేములవాడ డిసెంబర్ 12 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మండలాల వారీగా ఉన్న గిరిజన హాస్టల్ లో విద్యార్థి విద్యార్థును లకు చలికాలం వేల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని విద్యాశాఖ అధికారులు స్నానాలకు, వేడి నీటి సౌకర్యం కల్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలి, అలాగే విద్యార్థులకు చలిని తట్టుకునే విధంగా హాస్టల్లో దుప్పట్ల సౌకర్యం కూడా కల్పించాలని తదితర సమస్యలు ఏవైనా ఉన్న యుద్ధప్రాతిపదిగిన పరిష్కరించాలని, ముందుగా వెంటనే చలి తీవ్రతను దృష్టిలో పెట్టుకొని బెషరతుగా విద్యార్థులకు వేడి నీటి సౌకర్యం కల్పించాలని విద్యాశాఖ జిల్లా అధికారులను డిఈఓని జిల్లా సిపిఎం పార్టీ పక్షాన విద్యార్థుల పక్షాన పత్రిక ముఖంగా జిల్లా కమిటీ సభ్యుడు గురజాల శ్రీధర్ డిమాండ్ చేశారు.

## ఈనెల 14న గురుకుల హాస్టళ్ల లో ప్రత్యేక కార్యక్రమం

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య...**

**హనుమకొండ జిల్లా డిసెంబర్ 12(మనవార్తప్రతినిధి కొడెపాక శ్రీకాంత్):** హనుమకొండ జిల్లాలోని అన్ని గురుకుల హాస్టళ్లలో ఈనెల 14వ తేదీన ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య తెలిపారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో గురుకుల హాస్టల్ విద్యార్థుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలపై వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రభుత్వం గురుకుల హాస్టల్ విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలను పెంచిందన్నారు. అదేవిధంగా 16 సంవత్సరాల తర్వాత ప్రభుత్వం కాస్మోటిక్ చార్జీలను 200% పెంచిందని పేర్కొన్నారు. గురుకుల విద్యార్థుల కోసం పౌష్టిక ఆహారాన్ని అందిస్తుందన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. గురుకుల హాస్టల్ విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈనెల 14వ తేదీ నుండి అమలయ్యే నూతన డైట్, కాస్మోటిక్ చార్జీల పై జిల్లాలోని ప్రతి గురుకుల హాస్టల్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు. సంబంధిత గురుకుల పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యేలా చూడాలన్నారు. పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల వివరాలను తెలిపేలా బ్యానర్లను ప్రతి గురుకుల హాస్టల్ లో తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి గురుకుల విద్యాసంస్థ పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. పెంచిన డైట్ చార్జీలకు అనుగుణంగా విద్యార్థులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన పౌష్టిక ఆహారాన్ని తప్పనిసరిగా అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న



**ములుగు డిసెంబర్ 12 మనవార్త**

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మర్యాద పూర్వకంగా కలిసిన బి ఆర్ ఎస్ ములుగు జిల్లా, నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న. హైదరాబాద్ లోని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తన స్వగృహంలో పుష్పగుచ్చం ఇచ్చి మర్యాదపూర్వకంగా కలిసారు. అనంతరం కవితతో తో మాట్లాడుతూ జాగృతి పునర్నిర్మాణ బలోపేతానికి కృషి చేస్తున్న కవితకు కృతజ్ఞతలు తెలిపారు. జాగృతి బలోపేతానికి రాష్ట్రవ్యాప్తంగా మా వంతు కృషి చేస్తామని అలాగే ములుగు జిల్లా నియోజకవర్గ స్థాయిలో జాగృతిని గ్రామ గ్రామాలలో బలపడేలా కృషి చేస్తాము అని భూక్య జంపన్న అన్నారు. కవిత స్పందిస్తూ జంపన్న చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మీరు చేసే కార్యక్రమాలు ఎప్పటికప్పుడు చూస్తున్నానని, చాలా బాగున్నాయని, మీరు ఇలాగే ముందుకు సాగాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భూక్య జంపన్నతో రాష్ట్ర జాగృతి నాయకులు నలమాస శ్రీకాంత్ గౌడ్, గుండారపు రాజు, బాదావత్ రాజ్ కుమార్, సంతోష్ కుమార్, రాజేందర్, యాదగిరి నరసింహ రెడ్డి, అఫ్జల్ పాషా, గణేష్ గౌడ్, నవీన్ యాదవ్, రామి రెడ్డి, కన్నెబోయిన విక్రమ్ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఏంపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా లో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల, డిసెంబర్ 12(మన వార్తా ప్రతినిధి సాకేత)**

జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల సర్వే లో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లను ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మరియు ఎర్దడి గ్రామంలో పాటు మెట్ పెల్లి మండల వెంపేట్, గ్రామంలో పలు వార్డు లో ఇళ్లులేని నిరు పేదలు సమర్పించిన దరఖాస్తుల ఆధారంగా సర్వే సిబ్బంది చేస్తున్న ఇంటింటి సర్వేను తనిఖీ చేశారు. యాప్ ద్వారా సర్వే చేపట్టాలని సూచించారు. ఇందిరమ్మ పథకం కింద పూర్తిస్థాయి అర్హత గల నిరుపేద కుటుంబాలకు ఇళ్లను అందజేసే లక్ష్యంతో సర్వే చేయాలని తెలిపారు. జిల్లాలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజ పాలన దరఖాస్తు ఆధారంగా నిరుపేదను గుర్తించి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తావని తెలిపారు, ఎర్దండి గ్రామంలో సర్వే చేసిన సరళిని పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులు యొక్క వివరాలను యాప్ ద్వారా పొందుపరుస్తున్న వివరాల నమోదు ల్యాండ్ డాక్యుమెండను ప్లాటును స్వయంగా పరిశీలించి. కలెక్టరు దగ్గర ఉండి వివరాలను నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఇఇ, రాజేశ్వర్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటల్లో దొంగను పట్టుకున్న పోలీసులు...




**గంభీరావుపేట, డిసెంబర్12 (మనవార్త )**

గంభీరావుపేట మండలం మల్ల రెడ్డి పేట గ్రామం లోని కందుకూల సుమలత, భర్త శ్రీకాంత్ తాళం వేసిన ఇంట్లో దొంగతనం జరగడంతో 10/12 /24 రోజున పోలీసులకు సమాచారం ఇవ్వడంతో 24 గంటలలో దొంగను పట్టుకోవడం జరిగింది. దొంగతనం చేసిన వ్యక్తి అదే గ్రామానికి చెందిన కందుకూల దస్తగిరి తండ్రి పోచయ్య ను పట్టుకొని రిమాండ్ పంపడం జరిగిందని ఎస్ఐ తెలిపారు.